ప్రజాశక్తి
మంగళవారం 9 మే 2023
5
శ్రీకాకుళం



కేసుల రాజీకి కృషి చేయాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈనెల 13వ తేదీన నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల రాజీకి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లాలోని న్యాయాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి ఎక్కువ కేసులు రాజీ చేయడానికి న్యాయాధికారులంతా కషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, జిల్లా జ్యుడిషియల్ స్టేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ శారదాంబ, ఎక్సైజ్ మెజిస్ట్రేట్ భరణి తదితరులు పాల్గొన్నారు.

పైపైకి జలం

- వేసవి వేళ పెరిగిన నీటి నిల్వలు
- ఫిబ్రవరి, మార్చిలో పడిపోయిన నీటిమట్టం నిల్వలు
- ఏప్రిల్‌లో 1.28 మీటర్లు పెరుగుదల
- తొమ్మిది మండలాల్లో పైకి వచ్చిన నీరు
- సమృద్ధిగా వర్షాలు, నీటి వాడకం తగ్గడమే కారణం

సాధారణంగా వేసవి తాపం పెరుగుతున్న కొద్దీ భూగర్భ జలాలు క్రమేణా అడుగంటుతాయి. మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో నీటిమట్టం నిల్వలు కొంతమేర తగ్గుతాయి. ఈ ఏడాది మాత్రం భూగర్భ జలాల్లో కొంత పెరుగుదల కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలో నీటిమట్టం నిల్వలు క్రమేణా పడిపోగా, ఏప్రిల్‌లో మాత్రం 1.28 మీటర్ల మేర నీరు పైకి రావడం గమనార్హం. గతేడాది ఏప్రిల్‌తో పోల్చి చూసినా నీటిమట్టంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. 2022 ఏప్రిల్‌లో 6.62 మీటర్లు ఉండగా, ఈ సంవత్సరం ఏప్రిల్‌లో 6.57 మీటర్లుగా నమోదైంది. వర్షాలు పుష్కలంగా పడడం, భూగర్భ జలాలు వాడకం తగ్గడంతో నీటిమట్టం నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో మరింత ఎండ వేడిమి పెరిగే అవకాశం ఉండడంతో, నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఎండలు ముదురుతుండడంతో నీటిమట్టం నిల్వలు తగ్గిపోతాయని అంతా భావిస్తారు. ఈసారి అనూహ్యంగా భూగర్భ జలాలు పెరగడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిబ్రవరిలో జిల్లాలో నీటిమట్టం సగటున 7.39 మీటర్లు ఉండగా, మార్చిలో 0.46 మీటర్ల మేర దిగువకు చేరి 7.85 మీటర్లుగా నమోదైంది. ఏప్రిల్‌లో సగటున 6.57 మీటర్ల లోతున నీరు లభ్యమవుతోంది. గత నెలతో పోలిస్తే తొమ్మిది మండలాల్లో నీరు పైకి వచ్చింది. భూగర్భ జలాల స్థాయి ఆధారంగా నాలుగు కేటగిరీలుగా విభజించారు. భూగర్భ జలాలు మూడు మీటర్లలోపు లభ్యమైతే దాన్ని సురక్షిత స్థాయిగా పరిగణిస్తారు. 3.1 మీటర్ల నుంచి ఎనిమిది మీటర్ల మధ్యన నీటి నిల్వలు ఉంటే ఆ జోన్‌ను సాధారణ స్థాయిగా పరిగణిస్తారు. 8.1 మీటర్ల నుంచి 20 మీటర్ల మధ్య ఉన్న జోన్‌ను క్లిష్ట జోన్‌గా పరిగణిస్తారు. 20 మీటర్లు దాటినా నీరు లభ్యం కాకుంటే ప్రమాదకర జోన్‌గా నిర్ణయిస్తారు. ఏప్రిల్ ముగిసే నాటికి భూగర్భ జలశాఖ అధికారులు అందించిన వివరాలను పరిశీలిస్తే, భూగర్భ జలాల పరిస్థితి అర్థమవుతోంది. జిల్లాలో 30 మండలాల పరిధిలోని పలుచోట్ల నీటి లభ్యత నమూనాలను తీశారు. గతేడాది ఎనిమిది మండలాలు సురక్షిత జోన్‌లో ఉండగా, ప్రస్తుతం నాలుగు మండలాల్లో మాత్రమే మూడు మీటర్ల లోపు నీరు లభ్యమవుతోంది. గతేడాది 16 మండలాల్లో భూగర్భ జలాలు సాధారణ స్థాయిలో ఉండగా, ఈ సంవత్సరం అదనంగా మరో మండలం చేరింది. గతేడాదితో పోలిస్తే ఆరు నుంచి తొమ్మిది మండలాలు క్లిష్ట జోన్‌లో ఉన్నాయి. గతేడాది, ఈ సంవత్సరమూ ఒక్క మండలమూ సంక్లిష్ట జోన్‌లో లేదు.



నీటిమట్టం రీడింగ్‌ను నమోదు చేస్తున్న సిబ్బంది

నీటిమట్టం ఆధారంగా మండలాల పరిస్థితి ఇలా...

భూగర్భ జలాలు మూడు మీటర్ల లోపు లభ్యమయ్యే మండలాల్లో జి.సిగడాం, సరుబుజ్జిలి, హిరమండలం, ఎల్ఎన్‌పేట ఉన్నాయి. మూడు మీటర్లకు మించి ఎనిమిది మీటర్ల లోపు నీరు లభ్యమయ్యే మండలాల్లో బూర్జ, ఆమదాలవలస, ఇచ్ఛాపురం, గార, జలుమూరు, కొత్తూరు, మెళియాపుట్టి, శ్రీకాకుళం, నరసన్నపేట, పొందూరు, టెక్కలి, సంతబొమ్మాళి, మందస, లావేరు, పాతపట్నం, నందిగాం, పోలాకి ఉన్నాయి. ఎనిమిది మీటర్లకు మించి 20 మీటర్ల లోపు నీరు దొరికే మండలాల్లో కంచిలి, కవిటి, రణస్థలం, వజ్రపుకొత్తూరు, ఎచ్చెర్ల, సోంపేట, పలాస, కోటబొమ్మాళి, సారవకోట ఉన్నాయి.

నీటిమట్టం పెరుగుదలకు కారణాలు ఇవే...

మార్చిలో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురవడమే ప్రధాన కారణమని భూగర్భ జలశాఖ అధికారులు భావిస్తున్నారు. వర్షాలు కురవడంతో నీటిమట్టం పెరుగుదలకు కారణమైంది. వర్షాలు పడడంతో బోర్ల ద్వారా నీటి వినియోగం తగ్గింది. ఫలితంగా భూగర్భ జలాల వాడకం తగ్గింది. దాని ఫలితమే ఏప్రిల్ వచ్చేసరికి నీటిమట్టం నిల్వల్లో పెరుగుదల కనిపించినట్లు అధికారులు చెప్తున్నారు. అదీగాక వంశధార, మడ్డువలస ద్వారా పంటలకు నీరందిచడంతో రైతులు భూగర్భ జలాల జోలికి పోలేదు. ఆ కారణం వల్ల కూడా నీటిమట్టం నిల్వలు పెరిగాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

జిల్లాలో తగ్గిన గ్రౌండ్ వాటర్ వినియోగం

జిల్లాలో 93,443 హెక్టే మీటర్ల (హెక్టే అంటే కోటి లీటర్లు) మేర భూగర్భ జలాలు లభ్యమవుతున్నాయి. ప్రస్తుతం 17,626 హెక్టే మీటర్ల నీటిని వినియోగిస్తున్నారు. జిల్లాలో దొరుకుతున్న భూగర్భజలాలతో పోలిస్తే 19 శాతంగా వినియోగం ఉంది. నీటి కరువు సూచికలను పరిశీలిస్తే 26 మండలాలు సాధారణ స్థితిలో ఉన్నాయి. కోటబొమ్మాళి, బూర్జ, సోంపేట మండలాలు తేలికపాటి జాబితాలో ఉండగా, సారవకోట మండలం మోస్తరు కరువు జాబితాలో ఉంది.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

వేసవి ఉష్ణోగ్రతలు క్రమేణా పెరుగుతుండడంతో నీటిమట్టం నిల్వలు తగ్గే అవకాశం ఉంది. ప్రజలు పొదుపుగా నీటిని వాడుకోవాలి. భూగర్భ జలాల పరిరక్షణ, పెంపును ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా గుర్తించాలి. రైతులు సూక్ష్మ నీటిపారుదల సౌకర్యాలను వినియోగించుకోవడం, ఆరుతడి పంటలకు ప్రాధాన్యం వంటి నీటి నిర్వహణ, యాజమాన్య పద్ధతులను అనుసరించాలి. ముఖ్యంగా చెక్‌డ్యామ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు వంటివి నిర్మించి నీటి నిల్వ చేసే వనరులను అభివృద్ధి చేయడం ద్వారానే భూగర్భ జలాలను పెంచవచ్చు.

- జి.సత్యజీవన్,
భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు

షట్టర్లు బిగింపులో నిర్లక్ష్యం

శివారు భూములకు సాగునీరందించాలి : సిపిఎం



సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

వంశధార కాలువలకు కొత్త షట్టర్లు బిగించి, కాలువ శివారు భూములకు సాగునీరందించేందుకు వీలుగా తక్షణమే పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆదిత్య కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 70 ఏళ్ల కిందట వేసిన షట్టర్లు పూర్తిగా పాడైపోవడంతో శివారు భూములకు నీరందక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

2009 నాటికే షట్టర్లు పాడైపోవడంతో కొత్తగా కొనుగోలు చేశారని, కొనుగోలులో అవకతవకల పేరుతో 970 టన్నుల మెటీరియల్ 12 ఏళ్లుగా గోదాములో తుప్పు పట్టినా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై కోర్టులో కేసు ఉన్నా, కోర్టు అనుమతితో వాటిని వినియోగించుకునే అవకాశాన్ని అధికారులు పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం 513 షట్టర్లు పూర్తిగా పాడైపోయాయని చెప్పారు. నీటి కోసం రైతులు తాటిదుంగలు, ఇసుక బస్తాలు, గుర్రపు డెక్కను అడ్డు పెట్టుకునే దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయమని ప్రచారం చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి షట్టర్ల వ్యవహారం పట్టడం లేదని విమర్శించారు.

300 మంది లష్కర్లు పనిచేయాల్సిన అవసరం ఉంటే 70 మంది మాత్రమే ఉన్నారని, వీరికి ఏడాదికి నాలుగు నెలల జీతం మాత్రమే వస్తోందన్నారు. కాలువ నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం అడ్డం పడుతోందన్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఉన్న షట్టర్లను వినియోగించుకుని, కొత్త షట్టర్లను కొనుగోలు చేసి శివారు భూములకు సాగునీరందించాలని డిమాండ్ చేశారు. పంటలు వేసే నాటికే పనులన్నీ పూర్తి చేసి శివారు భూములు నీరందించాలని, లేకుంటే రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు, హెచ్.ఈశ్వరరావు, కొల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు బంగారు పతకం



కలెక్టర్‌కు బంగారు పతకాన్ని అందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

శ్రీకాకుళం : జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా అందించిన విశిష్ట సేవలకు సంబంధించి గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ బంగారు పతకాన్ని అందుకున్నారు. రాజ్‌భవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేశారు. కోవిడ్ సమయంలో నిధుల సమీకరణ, కోవిడ్ బాధితులకు వైద్యం, సేవలు అందించడం, రక్తనిల్వల సేకరణ, తలసేమియా, క్షయ, కుష్టు రోగులకు అందిస్తున్న సేవలు ప్రతిరోజూ 350 మంది నిరాశ్రయులు, పేదలు, యాచకులకు నిత్య అన్నపూర్ణ పథకాన్ని నిరాటంకంగా అమలు చేస్తూ విశిష్ట సేవలు అందిస్తున్నందుకు ఈ పతకం దక్కిందని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ పి.జగన్మోహనరావు తెలిపారు.



మాట్లాడుతున్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

పార్టీని నష్టపరిచే వారిని బహిష్కరిస్తాం

- టిడిపి ఏమీ బలంగా లేదు
- వచ్చే ఎన్నికల్లో ఓటు వేయని వారి గడప తొక్కను
- రెవెన్యూ మంత్రి ధర్మాన

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

పార్టీలోనే కొనసాగుతూ వ్యతిరేకులుగా ఉన్న వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తామని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని టౌన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని ఇప్పటికే గుర్తించామని, ఏరివేత చర్యలు చేపడతామని చెప్పారు. వాలంటీర్లపై అప్రమత్తంగా ఉండాలని, పార్టీకి వారే చేటు తెస్తారని చెప్పారు. టిడిపి అంత బలంగా ఏమీ లేదని, వైసిపి నాయకులంతా సమిష్టిగా ఉన్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేయని కుటుంబాల గడప కూడా తొక్కనన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, పార్టీ గ్రాఫ్ పెరిగిందని చెప్పారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో తలెత్తిన లోపాలను సరిదిద్దుకోవాలని, పార్టీ పటిష్టతకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. నాయకత్వ బాధ్యత నిర్వహించలేని నాయకులు స్వచ్ఛందంగా తప్పుకుని కొత్త వారికి అవకాశం కల్పించాలని హితవు పలికారు. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాల కంటే శ్రీకాకుళం నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం వినూత్నంగా చేశామన్నారు. కొన్నిచోట్ల మౌలిక వసతులు, చిన్న చిన్న సమస్యలపై కొంతమంది ప్రశ్నించారని చెప్పారు.

శ్రీకాకుళం మండలంలోని పలు గ్రామాలు, కార్పొరేషన్ పరిధిలో కొన్ని వీధుల్లో వెనుకబడ్డామని అసంతృప్తి వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా కొనసాగించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల్లో అనేక గ్రామాల్లో మెజార్టీ రాలేదని, బూత్‌స్థాయిలో మరింత పకడ్బందీగా పని జరగాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో త్వరలో డెడికేటెడ్ నెట్‌వర్క్ టీమ్‌తో ఈనెల 17న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామాలు, మండలాల వారీగా సమాచారాన్ని క్రోడీకరించి భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన చేస్తామని చెప్పారు. వైసిపి నాయకులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, నాయకులు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, చిట్టి జనార్ధనరావు, ఎం.స్వరూప్, మండవిల్లి రవి, మూకళ్ల తాతబాబు, చల్లా అలివేలుమంగ, సాధు వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచారం ఉండాలి

ల్యాండ్స్, సెటిల్‌మెంట్ కమిషనర్ సిద్ధార్థ జైన్



సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న సిద్ధార్థ జైన్

ప్రజాశక్తి - హిరమండలం

జిల్లాలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమగ్ర సమాచారం సంబంధిత అధికారుల వద్ద ఉండాలని రాష్ట్ర ల్యాండ్స్ అండ్ సెటిల్‌మెంట్ కమిషనర్, జిల్లా తుపాను ప్రత్యేక అధికారి సిద్ధార్థ జైన్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పిహెచ్‌సిని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పిహెచ్ఇఎల్ ద్వారా అందిస్తున్న 108 రకాల సేవల అమలుపై జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణను పిహెచ్‌సి వైద్యాధికారి సాయిగీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిహెచ్‌సి పరిధిలోని పెద్ద సంకిలి సబ్ సెంటర్‌ను పరిశీలించారు.

బ్యారేజ్ సెంటర్ వద్ద గల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాలు, బాలింతలు, గర్భిణులు, పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారాలను తెలుసుకున్నారు. సుభలయ ఆర్‌ఆర్ కాలనీ పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ లక్ష్మీతులసి, తహశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఒ శైలజ, కొత్తూరు ఐసిడిఎస్ సిడిపిఒ విమలరాణి, పలువురు అధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై కేసులు ఎత్తివేయాలి



జెసికి వినతిపత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు, సస్పెన్షన్లు ఎత్తివేయాలని ఎపి జెఎసి అమరావతి నాయకులు జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కు వినతిపత్రం అందించారు. ఎపి జెఎసి అమరావతి మూడో దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లాపరిషత్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర కోశాధికారి మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ అపరిష్కృత సమస్యలు, పిఆర్‌సి సాధన కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్షసాధిస్తోందని విమర్శించారు. దీర్ఘకాలంగా ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలను తక్షణమే చెల్లించాలని, ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారు ఆల్ఫ్రెడ్, జెఎసి జిల్లా చైర్మన్ కె.శ్రీరాములు, జిల్లా కార్యదర్శి ఎస్.వి రమణ, లక్ష్మణరావు, రెవెన్యూ సర్వీసుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వేణుగోపాలరావు, భాషా పండితుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.వసంతరావు హెడ్మాస్టర్ల సంఘం జిల్లా కార్యదర్శి పి.దాలినాయుడు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అర్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

మహిళల భద్రతకు కృషి

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అంకితభావంతో విధులు నిర్వర్తించి ఇటు ప్రజలకు, అటు పోలీసులకు సంధానకర్తలుగా వ్యవహరించి ప్రజా రక్షణకు, మహిళల భద్రతకు కృషి చేయాలని మహిళా పోలీసులకు ఎస్‌పి జి.ఆర్ రాధిక సూచించారు. మహిళా పోలీసుల విధి విధానాలు, ప్రజా, మహిళా భద్రత తదితర అంశాలపై మహిళా పోలీసులతో నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధ్యతను అధికారంగా భావించకుండా నేర రహిత సమాజం కోసం క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతిఒక్కరూ జాబ్ రూల్స్ పాటిస్తూ ప్రతి విషయాన్ని సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరచుకుని ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకోవాలన్నారు. జాతరలు, పండగల్లో నాటుసారా విక్రయాలపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలపాలని సూచించారు. విద్యార్థులకు గంజాయి అమ్మే వ్యక్తులను గుర్తించాలన్నారు.

దిశ యాప్ గ్రామ, పట్టణాల్లో ఉన్న మహిళలకు తెలియపరిచి క్షేత్రస్థాయిలో సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, అసాంఘిక కార్యకలాపాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామాల్లో ప్రతిరోజూ సందర్శించి ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించి నేర నియంత్రణలో కీలకపాత్ర వహించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి మహిళా పోలీసు పరిధిలోని సుమారు 20మంది యువకులను గుర్తించి సైబర్ నేరాలు, ట్రాఫిక్, నైట్ బిట్స్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమాజానికి సందేశాత్మక అంశాలపై ఐదు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎఎస్‌పి టి.పి విఠలేశ్వర్, డిసిఆర్‌బి సిఐ ప్రసాదరావు, సంబంధిత డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఇకెవైసిపై దృష్టిసారించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఉద్యోగులు తప్పనిసరిగా ఇకెవైసి చేయాలని జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు రవికుమార్ అన్నారు. ఇకెవైసి, రోజువారీ, ఎన్ఎంఆర్, అవుట్‌సోర్సింగ్, డిసిప్లైనరీ కేసులు, సిపిఎస్, ఎంటిఎస్‌పై డిడిఒలతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంఆర్, ఔట్ సోర్సింగ్, రోజు వారీ ఉన్న వారి డేటా సేకరించాలని చెప్పారు. ఆయా శాఖల్లో కేసులు, పనిష్మెంట్‌లు ఉంటే ఉన్నట్లు తెలపాలన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎక్కడ పనిచేస్తోందీ మ్యాపింగ్ చేయాలన్నారు. ఉద్యోగులు ఎపిజిఎల్ఐ పాలసీ పెంచిన తర్వాత బాండు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో 1488 డిడిఒలు ఉండగా, జిల్లాలో మొత్తం 24,874 మంది ఉద్యోగులు ఉన్నట్లు చెప్పారు. 24,040 మంది ఉద్యోగులు ఇకెవైసి పూర్తి చేశారని, అవుట్‌సోర్సింగ్‌లో 3185 మందికి 1781 మంది ఇకెవైసి పూర్తి చేసినట్లు వివరించారు. కాంట్రాక్టు ఉద్యోగులు 1646 మంది ఉండగా 1235 మంది ఇకెవైసి పూర్తి చేసినట్లు తెలిపారు. పెన్షనర్లు 16,623 మంది ఉండగా 8202 మంది ఇకెవైసి పూర్తి చేసినట్లు చెప్పారు. మ్యాపింగ్ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. పెన్షనర్లు ఇకెవైసి నమోదు తక్కువ శాతం ఉందని, సంబంధిత ట్రెజరీలకు వెళ్లి ఇకెవైసి చేయించుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోనూ ఇకెవైసి చేయబడుతుందన్నారు. ఈనెల 11వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులపై ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం కోసం డేటా బేస్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమావేశంలో ఎటిఒ పి.సావిత్రి, ఎస్‌టిఒ ఎం.తులసీరావు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిడిఒలకు వివరించారు. సమావేశంలో డిడిఒలు, సీనియర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.


తప్పుడు ధ్రువపత్రాలపై దర్యాప్తు చేయాలి

- జెసిని కోరిన బాధితులు
- 'స్పందన'కు 238 వినతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

తప్పుడు పత్రాలతో భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న కొందరికి కొత్తూరు తహశీల్దార్ సహకరిస్తున్నారని ఆ మండలంలోని ఓంద్రుజోలకు చెందిన కొర్నాన త్రినాథ్, కొర్నాన బుడ్డు తదితరులు ఫిర్యాదు చేశారు. గ్రామ పరిధిలోని సర్వే నంబరు 23లో 17 సెంట్ల గ్రామకంఠం భూమిలో వంశపారపర్యంగా గొర్రెలు కట్టుకుంటున్నామని, ఆ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న డీలరు రేగాన తిరుపతిరావుకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను తహశీల్దార్ జారీ చేశారని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ వినతులు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా పలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై 238 మంది వినతులు వచ్చాయి. ఆఫ్‌షోర్ ప్రాజెక్టు అదనపు పరిహారం చెల్లించలేదని పలాస మండలం టెక్కలిపట్నంకు చెందిన చిన్నారావు ఫిర్యాదు చేశారు. ఉద్దాన గ్రామాల్లో అనేక మందికి హుదూద్ తుపాను అదనపు పరిహారం చెల్లించలేదని, గతంలో చెల్లించిన వారికే మళ్లీ ఇస్తున్నారని ఉద్దానం పరిరక్షణ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. రీసర్వేలో తప్పులతడకలుగా పాసు పుస్తకాలను జారీ చేశారని, వాటిని సరిదిద్ది వాస్తవ పరిస్థితికి అనుగుణంగా హక్కుదారులకు పాసు పుస్తకాలు అందజేయాలని మందస మండలం బెల్లుపటియాకు చెందిన నాగేశ్వరరావు వినతిపత్రం అందించారు. రబీ సాగులో పండించిన ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని జలుమూరు మండలానికి చెందిన పలువురు రైతులు వినతిపత్రాలను అందజేశారు. వీటితో పాటు పలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై ఫిర్యాదులు అందాయి.

ఎచ్చెర్ల, పొందూరు మండలాల్లో మ్యుటేషన్లపై వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జెసి ఆదేశించారు. అర్జీలు పెండింగ్‌లో ఉండరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఉప కలెక్టర్లు జి.జయదేవి, సుమబాల, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్‌డిఎ ఆధ్వర్యాన ప్రచురించిన జగనన్న సంక్షేమ కేలండర్‌ను జెసి ఆవిష్కరించారు.



వినతులు స్వీకరిస్తున్న జెసి నవీన్


సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి అప్పలరాజు

ఉద్యోగాల సృష్టికర్త సిఎం జగన్

పశుసంవర్థకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు సృష్టించే నాయకులు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. 1998లో ఎంపికైన ఎంటిఎస్ ఉపాధ్యాయుల కలలు నిజం చేసిన సందర్భంగా సోమవారం మంత్రి కార్యాలయం ప్రగతి భవన్‌లో సిఎం జగన్ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలో రెండు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని అన్నారు. ఆసక్తిగల యువకులకు నూతన పరిశ్రమల స్థాపనకు ఆర్థిక చేయూతను అందిస్తున్న ప్రభుత్వమని వివరించారు. 1998లో ఎంపికైన ఎంటిఎస్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేశారని అన్నారు. అలాగే వీరికి ఉద్యోగ సర్వీస్‌ను 62 ఏళ్లకు పొడిగించారని, ఒక్క రోజు నిలుపుదలతో 12 నెలల జీతం ఇచ్చేందుకు, ప్రత్యేక అంశాలు పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మంత్రిని సన్మానించారు.

స్వర్ణ పతకాలతో మెరిసిన సిక్కోలు విద్యార్థులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

స్థానిక మహాలక్ష్మినగర్ కాలనీలో కెన్యూరియో కరాటే విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకాలతో మెరిసి సిక్కోలు ఘనకీర్తిని రాష్ట్ర నలుమూలలకు వినిపించేలా చేశారని కరాటే చీఫ్ రెడ్డి ఢిల్లేశ్వరరావు తెలిపారు. ఎపి ఇన్విటేషనల్ కెన్యూరియో కరాటే ఛాంపియన్ షిప్‌లో భాగంగా విశాఖపట్నం జిల్లా గాజువాకలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో నగరానికి చెందిన కెన్యూ రియో విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారని అన్నారు. మొత్తం 20 మంది విద్యార్థులు కటా, కుమిటీల్లో నల్లై పతకాలను కైవశం చేసుకున్నారన్నారు. ఇందులో స్వర్ణం 16, రజతం 7, కాంస్యం 11 పతకాలతో పాటుగా బెస్ట్ టీం అవార్డును సైతం కైవసం చేసుకున్నారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఎపి కరాటే చీఫ్ కె.సుమన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, పతకాలను, బెస్ట్ టీం అవార్డును అందజేశారని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ రెడ్డి ఢిల్లేశ్వరరావుని శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం అభినందించారు.


ట్రోఫీని అందుకుంటున్న క్రీడాకారులు

పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పుస్తకం చేతిలో ఉంటే మంచి స్నేహితుడు పక్కన ఉన్నట్టేనని, అందువల్ల ప్రతిఒక్కరూ పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని ఇంటాక్ పూర్వ కన్వీనర్ రాధాప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాలకే పరిమితం కావద్దని, దేశ, రాష్ట్ర సమకాలీన పరిస్థితులు, పూర్వ చరిత్ర, చారిత్రాత్మక నేపథ్యం తెలుసుకున్నప్పుడే రానున్న కాంపిటేటివ్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు అందుకోగలరన్నారు. అలాగే మానసిక ఉల్లాసాన్ని అందించే కథలు, పాటలు, నృత్యం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. కేంద్ర సాంస్కృతిక శిఓనా మండలి జిల్లా రిసోర్సుపర్సన్ ఎల్.కృష్ణారావు విద్యార్థులకు కథలు, కవితలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మందపాటి రామకృష్ణారావు, హిమలక్ష్మి, ఎస్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

లావేరు : పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థీ వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ లండ ఈశ్వరరావు అన్నారు. లావేరు శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. కథలు వినుట, పుస్తక పఠనం, కథలు చెప్పడం, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, విశ్రాంతి ఉద్యోగి ఎం.ప్రకాశరావు, గ్రంథాలయ సహాయకులు పి.షణ్ముఖరావు, ఎ.గడ్డియ్య పాల్గొన్నారు.

నౌపడ : నౌపడ శాఖాగ్రంథాలయంలో సర్పంచ్ పిలక బృందాదేవి రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యాన గ్రంథాలయ అధికారి బి.రూపావతి వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. వేసవి సెలవుల్లో పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.జయకృష్ణారెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు ప్రసాద్, పాఠకులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలను ప్రారంభించారు. ఈ మేరకు గ్రంథాలయాధికారి అన్నెపు కోటేశ్వరరావు పోస్టర్‌ను ఆవిష్కరించారు. రోజూ విద్యార్థులు పాఠకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలుగు ఉపాధ్యాయులు తమ్మినేని సూర్యనారాయణ పుస్తక పఠనంలో దాగి ఉన్న నైపుణ్యాలను వివరించారు. విద్యార్థుల్లో సహజంగా వచ్చే సందేహాలకు చక్కని పరిష్కార సమాధానాలను మోడల్ స్కూల్ కెమిస్ట్రీ ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు వివరించారు.

పొందూరు : స్థానిక శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.వి.భాస్కర్‌రాజా వేసవి విజ్ఞాన శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పి.రాజేశ్వరరావు గ్రంథాలయ పాఠకుడు డి.కాశిబాబు పాల్గొన్నారు.

టెక్కలి : వేసవి సెలవులు సందర్భంగా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని టెక్కలి సర్పంచ్ గొండేల సుజాత కోరారు. శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.ఉదయ్‌కిరణ్, విశ్రాంత ఉపాధ్యాయులు జి,మోహనరావు, గ్రంథాలయ సిబ్బంది అమ్మనమ్మ, గిరిబాబు పాల్గొన్నారు.

కొత్తూరు : స్థానిక శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలన్ని సర్పంచ్ పలక కృష్ణవేణి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి టి.ఇందిర, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ జలుమూరు చిన్నవాడు అన్నారు. మండలంలోని శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, ఎంఎంపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆంగూరు రామారావు, హరినాథ్, దుర్గారావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు వరం అని గ్రంథాలయ అధికారి అనురాధ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు వేసవి విజ్ఞాన శిబిరం ఎంఇఒ ఎస్.దేవేందరరావు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలోవాలంటీర్లు రాయల మణికంఠ, గాలి ప్రియాంక పాల్గొన్నారు.


లావేరు : మాట్లాడుతున్న ఎంఇఒ ఈశ్వరరావు


టెక్కలి : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సుజాత


సంతబొమ్మాళి : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ చిన్నవాడు


శ్రీకాకుళం అర్బన్: మాట్లాడుతున్న రాధాప్రసాద్


పొందూరు : వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు


నౌపడ : పరిశీలిస్తున్న రవికుమార్‌రెడ్డి


కొత్తూరు : మాట్లాడుతున్న సర్పంచ్ కృష్ణవేణి

పట్టణంలో ట్రాఫిక్‌జామ్

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం గ్రామ దేవత ఉత్సవాలు ముగింపు దశకు చేరుతుండటంతో రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో పట్టణంలో ఒక్కసారిగా రద్దీ పెరగడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ప్రజలు, వాహనాలు అవస్థలు పడుతున్నారు. గత నెల 17 రాత్రి ప్రాంభించిన గ్రామ దేవత ఉత్సవాలు ఈ నెల 15తో ముగిస్తుంది. దీంతో వారం రోజులుగా పెరుగుతూ వస్తున్న జనాభా ఒక్కసారిగా ఆదివారం విపరీతంగా పెరిగిపోయింది. వాహనాల రాకపోకలపై ఆకాంక్షల లేకపోవడంతో పట్టణ పుర వీధుల్లో కార్లు, వ్యాన్లు , పట్టణ ప్రధాన రోడ్డులో బస్సులు రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ రద్దీతో పట్టణం కిటకిటలాడింది. పోలీసులు, అధికారులు ముందస్తు అంచనా వేయకపోవడంతో ట్రాఫిక్ నియంత్రణ తప్పింది. దీంతో సంబరాలు చూడడానికి వచ్చిన వారు అనేక ఇబ్బందులు పడ్డారు. ఇంకా రానునున్న రోజుల్లో జన సంచారం పెరిగే అవకాశం ఉంది. పోలీసులు స్పందించకపోతే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు తప్పదు.


అవస్థలు పడుతున్న వాహనదారులు

పక్కాగా ఆన్‌లైన్‌లో నమోదు

ప్రజాశక్తి- టెక్కలి

వివిధ ప్రభుత్వ శాఖల్లో డ్రాయింగ్ అధికారులుగా ఉన్న వారంతా తమ శాఖల్లో విధులు నిర్వహిస్తూ... అభియోగాలు, మోపబడినవారు, వివిధ కేసుల్లో నిందితుగా ఉన్న వారి వివరాలు ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని టెక్కలి ఉపఖజానా శాఖాధికారి బి.రామకృష్ణ అన్నారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో డిడిఒలకు సోమవారం అవగాహనా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రాయింగ్ అధికారుల పరిధిలోని పలువురు అధికారుల్లోను, ఉద్యోగుల్లోను, అవినీతి ఆరోపణలు, నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణల్లో ఉన్నవారు, ఆర్థికపమైన లావాదేవీలతో సంబంధం ఉన్నవారి వివరాలను ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌లో ఈ నెల 15లోగా నమోదు చేయాలన్నారు. వివరాలను తప్పుడుగా నమోదు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత ఉద్యోగుల వివరాలను ఏ విధంగా నమోదు చేయాలన్న విషయాలను ఉపఖజానాశాఖాధికారి ఎం.భాగ్యలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది మన్మథరావు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న రామకృష్ణ

క్రోనీ క్యాపిటలిజంతో ప్రమాదం


అప్పలసూర్యనారాయణ

శ్రీకాకుళం అర్బన్: క్రోనీ క్యాపిటలిజం ప్రజస్వామ్య వ్యవస్థకు తూట్లు వేస్తూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తోందని మాజీ మంత్రి గుండ అప్పలరా సూర్యనారాయణ పేర్కొన్నారు. అరసవల్లి తన స్వగృహంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. విలువలతో కూడిన రాజకీయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రస్తుతం కష్టంగా మారిందన్నారు. క్రోనా క్యాపిటలిజం గురించి విస్తృతంగా చర్చించి ప్రజానీకానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో అవినీతిని అరికట్టాలని, ఒక వైపు అవినీతి వల్లే అభివృద్ధిని సాధించలేకపోతున్నామని పేర్కొన్నారు. క్రోనీ క్యాపిటలిజం వల్ల ప్రస్తుతం సెల్ కంపెనీలు, క్విడ్‌ప్రోకోలకు నిలయమై అవినీతి డబ్బులు కుప్పలు, తెప్పలుగా కూడుకున్నాయని అన్నారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రజలే ఊపిరి అని, అందువల్ల ప్రజలే అవినీతిపరులను అడ్డుకుని చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. క్రోనీ క్యాపిటలిజం భాగస్వామి కావడం అంటే దేశాన్ని, రాష్ట్రాన్ని బలహీనపర్చడమేనన్న భావన సమాజంలో అన్ని తరగతలూ భావిస్తూ... విద్యావంతులైన యువత ముందుకు రావాలని కోరారు.

తాగునీటి సరఫరా వేళల్లో మార్పు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘ పరిధిలోని మెట్టెక్కివలస, అక్కివలస ప్రాంతాల్లో అమ్మవారి పండగల దృష్ట్యా తాగునీటి కుళాయిల సరఫరా వేళల్లో మార్పులు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల్లో ఉదయం 5.30 నుంచి రూ.10.30 గంటల వరకు నీటిని సరఫరా చేస్తున్నామని అన్నారు. అలాగే పట్టణంలోని మిగతా ప్రాంతాలైన కృష్ణాపురం, ఫైర్ స్టేషన్, సాయి నగర్, ఊసవానిపేట, కొత్తకోట వారివీధి, మోనింగివారి వీధి, లక్ష్మీనగర్, పాతినవారి వీధి, పూజారిపేట, డాబాలవారి వీధి, కుసుమంచివారి వీధి, చంద్రయ్యపేట, గణేష్ నగర్, గేటు, పాత ఆమదాలవలస, వెంగళరావు కాలనీలకు ఉదయం 11.30 నుంచి సాయంత్రం 4.30 లోపు నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ రోజుల పాటు చేస్తున్న నీటి సరఫరాను పట్టణ ప్రజలు గమనించి పురపాలక సంఘ సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు.

వికలాంగులకు త్రీ వీలర్ బైక్‌ల పంపిణీ

ప్రజాశక్తి- రణస్థలం

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎపి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా పది త్రీ వీలర్ మోటార్ వెహికల్‌ను వికలాంగులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ త్రీ వీలర్ మోటార్ వెహికల్‌ను చాలా జాగ్రత్తగా వాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టి డిపార్ట్‌మెంట్ సహాయ సంచాలకులు కె.కవిత, సిఆర్అండ్ఎంఒ సూపరిండెంట్ ఎన్.వి.వర్మ, రణస్థలం, లావేరు, జి.సిగడాం మండలం ఎంపిడిఒలు ధనుంజయరావు, సురేష్, శ్రీనివాసరావు, లావేరు మండల వైసిపి అధ్యక్షులు దన్నాన రాజినాయుడు, రణస్థలం మండలం వైస్ ఎంపిపి ప్రతినిధి మైలపల్లి కామరాజు పాల్గొన్నారు.


బైక్ తాళం అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- పలాస

ఎన్నికల ముందు సిఎం జగన్మోహన్‌రెడ్డి 104 ఎంఎంయు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని 104 ఉద్యోగస్తుల జిల్లా ప్రెసిడెంట్ నారాయణరావు కోరారు. 104 రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 8 నుంచి 14 వరకు జరిగే ఉద్యమంలో భాగంగా తొలి రోజు జిల్లా యూనియన్ ఆధ్వర్యాన ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్, జిల్లా మేనేజర్లకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రానిన సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాదిరి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా 104 ఎంఎంయు ఉద్యోగస్తులను నిర్వహించాలన్నారు. ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే జిఒ నంబరు 44, 59 ప్రకారం పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఎంప్లాయిస్ కంట్రిబ్యూషన్, అరబిందో యాజమాన్యమే చెల్లించాలన్నారు. ప్రతినెలా జీతాలు సకాలంలో చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి బమ్మిడి లోకనాథం, ట్రెజరర్ సనపల నరేష్, కమిటీ సభ్యులు అన్నెపు ధనలక్ష్మి పాల్గొన్నారు.

నది పక్కనే ఉన్నా నీళ్లు లేవు

స్పీకర్ వద్ద మొర పెట్టుకున్న నారాయణపురం గ్రామస్తులు

ప్రజాశక్తి- బూర్జ

నది పక్కనే ఉన్నాం... కానీ తాగడానికి నీరు లేదని, దీంతో నీటికి అవస్థలు పడుతున్నామని లాభం పంచాయతీ నారాయణపురానికి చెందిన పీరికట్ల నారాయణమ్మ, పొట్నూరి చంద్రమ్మ, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం వద్ద మొరపెట్టుకున్నారు. మండలంలోని నారాయణపురంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీరు, సాగునీరు కాలువలు, సిసి రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటిని మరమ్మతులు చేపించాలని కోరారు. అలాగే గ్రామంలో కాలువలు లేకపోవడంతో వీధుల్లో వర్షం నీరు నిల్వ ఉంటుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పీకర్ స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, జెడ్‌పిటిసి బి.రామారావు, వైస్ ఎంపిపి కరణం కృష్ణంనాయుడు, కె.నాగేశ్వరరావు, డిసిఎంఎస్ మెంబరు జలు బలరాంనాయుడు, మామిడివలస ఎంపిటిసి రాంబాబు, ఎంపిటిసి బూర శ్రీరామ్మూర్తి, బి.అప్పలనాయుడు, తహశీల్దార్ రమణారావు, ఎంపిడిఒ రవీంద్రబాబు, ఎఒ రాజేశ్వరరావు, మండల ఇంజినీరింగ్ అధికారి మౌనిక, ఎపిఒ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీరు, రహదారుల సౌకర్యం కల్పించాలి

లావేరు : గ్రామంలో తాగునీరు, రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యలు పరిష్కరించాలని గుమ్మాడం గ్రామస్తులు ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ముందు ఆవేదన చెందారు. సోమవారం గుమ్మాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందజేశారు. తాగునీటి కుళాయిల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, ఎంపిడిఒ కె.సురేష్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం గుమ్మడాం ఎస్‌సి కాలనీలో బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు.


బూర్జ : స్పీకర్ వద్ద మొరపెట్టుకుంటున్న గ్రామస్తులు

ప్రశాంతంగా పాలిసెట్ మోడల్ టెస్టు


పాలిసెట్ మోడల్ టెస్టును రాస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఈ నెల 10న నిర్వహించనున్న పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షలను చక్కగా రాసి మంచి ర్యాంకులు సంపాదించాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.నారాయణరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలలో సోమవారం పాలిసెట్ మోడల్ టెస్టును నిర్వహించారు. ఈ మేరకు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 18 నుంచి పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణను ఇచ్చామని అన్నారు. అలాగే ఉచితంగా మెటీరియల్స్, మోడల్ పేపర్లు కూడా అందజేశామన్నారు. విద్యార్థినుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఈ మోడల్ టెస్టు నిర్వహించామని తెలిపారు. మంచి ర్యాంకు సంపాదించినట్లయితే అనుకున్న కళాశాలలో చేరవచ్చని అన్నారు. పాలిటెక్నిక్ విద్య పూర్తయిన తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు పాలిటెక్నిక్ కోర్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎంట్రన్స్ పరీక్షకు సమయం ఒక్కరోజే ఉన్నందున విద్యార్థులు మోడల్ పేపర్స్‌ను, స్టడీ మెటీరియల్‌ను పూర్తిగా చదవాలన్నారు. ఆయా గ్రూపును బట్టి సీట్లు ఉంటాయని, రిజర్వేషన్లు కేటగిరీల వారీగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం హెడ్ అన్నెపు గోపి, ఇసి ఫ్యాకల్టీ హెడ్ పి.శ్రీనివాసరావు, మ్యాచ్ అధ్యాపకులు సత్యనారాయణ, వివిధ విభాగాధిపతుల సిబ్బంది పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగలో పంచాయతీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, ఎఎంసి చైర్మన్ ఎన్.బాబూరావు, వైస్ ఎంపిపిలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజ్ సాహు, కో-ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న విజయ

సాయికుమార్ పరామర్శ

లావేరు : మండలంలోని మురపాకకు చెందిన కోరుకొండ రాముని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ సోమవారం పరామర్శించారు. రాము తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న సాయికుమార్ పరామర్శించి సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనివాసునాయుడు ఉన్నారు.

రక్తదాన శిబిరాలకు స్పందన

శ్రీకాకుళం రూరల్ ప్రపంచ తలసీమియా దినోత్సవాన్ని పరస్కరించుకుని చాపర సాయి డెంటల్ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మరకు 42 మంది దాతలు రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ టి.వి.గంగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తలసిమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్త మందించి సహాయ పడాలని సంకల్పంతో ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ రక్తం కొరత ఉన్న సమయంలో రక్తదానం చేయడానికి ముందుకొచ్చిన కళాశాల యాజమాన్యం, విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సుధీర్, సిబ్బంది డాక్టర్ ఎల్.శ్రీకాంత్, డాక్టర్. కె.నందితారాణి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, పి.చైతన్యకుమార్, ప్రకాష్, పవన్ పాల్గొన్నారు.

నౌపడ : సంతబొమ్మాళి మండలం భావనపాడులో పలాస ప్రాణదాన బ్లడ్ బ్యాంకు సహకారంతో ఆ నలుగురు సేవా సంస్థ సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తల సేమియా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 42 మంది గ్రామ యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిత్తు చిన్ని మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత రక్తదానం చేయడం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ నలుగురు సేవా సంస్థ సభ్యులు పిచ్చుక పాపారావు, సాన ఈశ్వరరావు, టెంక తేజ, రాజు, రామకృష్ణ, సేవా సమితి సభ్యులు మురళీకృష్ణ, మోహనరావు పాల్గొన్నారు.


నౌపడ : రక్తదానం చేస్తున్న యువకులు


శ్రీకాకుళం రూరల్ : రక్తదానం చేస్తున్న విద్యార్థులు

తోటవాడలో గృహిణి ఆత్మహత్య!

బూర్జ : మండలంలోని తోటవాడకు చెందిన గేదెల అమ్మన్న (28) ఆత్మహత్యకు పాల్పండి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమ్మన్నతో గ్రామానికి చెందిన గేదెల సాయికుమార్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. సోమవారం సాయంత్రం భార్యతో గొడవపడి సాయికుమార్ బయటకు వెళ్లిపోయాడు. ఎప్పటికీ రాకపోవడంతో ఫోన్ చేయగా... సాయికుమార్ లిఫ్ట్ చేయలేదు. దీంతో మనస్తాపానికి గురై నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని ఫోన్‌కు వాయిస్ మెసైజ్ పెట్టి ఇంట్లో ఉన్న ఫ్యాన్ కొక్యానికి తాడు వేసి ఆత్మహత్యకు పాల్పడింది. కొద్ది సమయం తరువాత కుటుంబ సభ్యులు చూసి కింద దించి చూడగా అప్పటికే మృతి చెందింది. పోలీసులకు వివరణ కోరితే తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

బాలికపై అసభ్యకర ప్రవర్తన

వజ్రపుకొత్తూరు : మండలంలోని పూండి పరిసర ప్రాంతానికి చెందిన బాలికపై యువకుడు అసభ్యకర ప్రవర్తనకు పాల్పడడం మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాలిక పూండి సమీపంలోని పెట్రోల్ బంక్‌లో పనిచేస్తుంది. ఈ సమయంలో కొమరల్తాడకు చెందిన 30 ఏళ్ల యువకుడు కొంకి పవన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలికకు మధ్యాహ్నం ఐస్ క్రీమ్ కొని ఇచ్చాడు. అనంతరం గంట తరువాత కూల్ డ్రింక్ ఇచ్చాడు. బాలికను మాయమాటలు చెప్పి లోబరుచుకొని పెట్రోల్ బంక్ సమీపంలోని బాత్ రూమ్‌కి తీసుకుని వెళ్లి లైంగికంగా వేధించాడని తెలుస్తోంది. బాలిక భయంతో పరుగులు తీసి కుటుంబ సభ్యులకు జరిగిన విషయాన్ని ఏడ్చుకుంటూ చెప్పడంతో ఈ విషయం బయటకు పొక్కింది. బాలిక అమ్మమ్మ ఫిర్యాదు మేరకు వజ్రపుకొత్తూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. లైంగిక దాడికి గురైన బాలికను పలాస ప్రభుత్వాస్పత్రికి వైద్య పరీక్షలు నిమిత్తం పంపించారు. దీనిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.మధుసూదన్ తెలిపారు.

సీనియర్ జర్నలిస్టు మూర్తి మృతి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం సీనియర్ జర్నలిస్ట్, బాహుదా మెగ్జైన్ ఎడిటర్ వై.ఎస్.ఆర్.మూర్తి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఇచ్ఛాపురంలో ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి విలేకర్‌గా పనిచేశారు. అనారోగ్యానికి గురికావడంతో స్థానిక ఓ ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చేరించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆయన మృతిపై ప్రెస్‌క్లబ్ సంతాపం ప్రకటించారు. విషయం తెలుసుకున్న పలువురు మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, వైసిపి జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ తాడి ఆదిరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు కాళ్ల ధర్మారావులు సంతాపం తెలిపారు.

ఉత్సాహంగా సంగిడీ పోటీలు

టెక్కలి రూరల్: ఆదిఆంధ్ర వీధి మూగమ్మ తల్లి మూడు రోజుల ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి సంగిడి పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీలో మొదటి బహుమతి విప్పంగికి చెందిన జి.సత్యనారాయణ, ద్వితీయ బహుమతి వప్పంగికి చెందిన రమణ, తృతీయ బహుమతి ఆవాల వసంతరావు గెలుపొందారు. కార్యక్రమంలో జోగి కుమార్, జోగి ఢిల్లేశ్వరరావు జోగి రవి, జోగి జనార్ధనరావు, జోగి హేమసుందరరావు, జోగి నాగరాజు, జోగి నాని, సీతారాం పాల్గొన్నారు.

ముగిసిన 'లోకోస్' యాప్ శిక్షణ



ఆమదాలవలస : మాట్లాడుతున్న కూర్మారావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

గ్రామీణ స్వయం శక్తి సంఘాల్లో మహిళలు తీసుకుంటున్న రుణాల నుంచి ప్రతి పొదుపు సంఘంలో కనీసం ఒక జీవనోపాధి యూనిట్ ఉండేటట్లు లక్ష్యం పెట్టుకుని సిబ్బంది పనిచేయాలని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు ఆదేశించారు. పట్టణంలోని మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన లోకోస్ యాప్ శిక్షణ సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా మహిళలు వాడుకుంటున్న అప్పులను ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. పిల్లల ఉన్నత చదువులతో పాటు వారి కుటుంబ జీవనోపాధులను మెరుగుపరుచుకోవడానికి మాత్రమే ఉపయోగించాలన్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని శతశాతం తిరిగి చెల్లించాలని సూచించారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ తయారు చేసుకొని బ్యాంకు రుణం పొందాలని సూచించారు. ఇళ్లు కట్టుకుంటున్న ప్రతి సభ్యురాలకూ రూ.35 వేలు రుణం మంజూరు చేయించాలన్నారు. 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు గల వారు పిఎంజెబివై, 70 ఏళ్ల లోపు మహిళలంతా సురక్ష బీమా యోజనలో నమోదయ్యేటట్లు సచివాలయ, నరేగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వివరించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, విఒఎలు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం సిసి, విఒలకు లోకోస్ యాప్ పనివిధానంపై శిక్షణ ఇస్తున్నామని ఎపిఎం లలిత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రతి సంఘం లావాదేవీలూ పూర్తిస్థాయిలో తెలుసుకోవచ్చని వివరించారు.



కలిసిన చిన్ననాటి స్నేహితులు

సంబరాల వేళ...

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారు సంబరాల సందర్భంగా ఇచ్ఛాపురం ప్రభుత్వ హైస్కూల్‌లో 1976-77 బ్యాచ్‌కి సంబంధించిన స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులు, తమ చిన్ననాటి స్నేహితులు ఆత్మీయంగా కలుసుకున్నారు. హైదరాబాద్, భిలాయి, విజయవాడ తదితర దూర ప్రాంతాల నుంచి చిన్ననాటి స్నేహితులు తరలివచ్చారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు తన 65వ పుట్టిన రోజును తన చిన్ననాటి స్నేహితుల మధ్య కేక్ కట్ చేసి సంబరంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు తన జీవితంలో మరిచిపోలేనిదని, జీవితాంతం గుర్తుండిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న హైస్కూల్‌లోని ఉపాధ్యాయుల ద్విచక్ర వాహనాల కోసం నిర్మించిన షెడ్‌ను ప్రారంభించారు.

రక్షణ గోడ నిర్మించాలని వినతి

టెక్కలి : మండలంలోని తిర్లంగి గ్రామ చెరువుపై ఉన్న 46 ఆర్ కెనాల్‌కు వెళ్లే రక్షణ గోడ 30 మీటర్లు మరమ్మతులకు గురైందని, వీటిని తక్షణమే నిర్మించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. తిర్లంగి శ్మశాన వాటిక నుంచి కాలనీ వరకు వంశధారమ గట్టు ఆక్రమణలకు గురైందని అన్నారు. మేఘవరం నుంచి అక్కుదంసాగరం వరకు కెనాల్‌లో పూడికతీత పనులు చేపట్టాలని కోరారు. శ్యాంసుందరాపురం-గొల్లగండి చెరువు పక్కన రక్షణగోడ నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పి.వి.అప్పలనాయుడు, ఎస్.ఢిల్లేశ్వరరావు, ఎల్.తారకేశ్వరరావు, జి.ప్రసాంత్‌కుమార్ పాల్గొన్నారు.

రేపట్నుంచి శిక్షణా తరగతులు

రణస్థలం రూరల్ : మండల కేంద్రం రామతీర్థాలు రోడ్డులో ఉన్న ఐరిస్ సకల్యా పాఠశాలలో ఈ నెల 10 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని డైరెక్టర్ కోమనాపల్లి హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఏటా ఉచిత వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు ఆరేళ్లు నిండిన ప్రతి విద్యార్థికీ ఆంగ్లం, గణితంలో కొత్తగా, త్వరగా అర్థం చేసుకొనే సరలతర విధానంతో ఒత్తిడికి గురికాకుండా సరదా కలిగే విధంగా ఈ మన వేసవి ఉచిత తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు 8885550389 నంబరును సంప్రదించాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



నగదును అందజేస్తున్న ఉపాధ్యాయులు

అభిషేక్‌కు ప్రోత్సాహం

ప్రజాశక్తి- పోలాకి

నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఎం.అభిషేక్‌కు ఉపాధ్యాయులు పైడి వెంకటరమణ రూ.5 వేలు ప్రోత్సాహంగా అందజేశారు. ఉపాధ్యాయులు సిబ్బంది కలిసి విద్యార్థి గ్రామం తామరాపల్లి వెళ్లి సోమవారం అభినందనలు తెలిపారు. అలాగే ఉన్నత చదువులు పట్ల ఆసక్తి పెంచి మరిన్ని ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవరావు, శ్రీసాయి, శ్రీనివాస్ శర్మ, వి.ఎస్.ఆర్.పట్నాయక్, డి.లక్మణరావు, బి.రామారావు పాల్గొన్నారు.

సత్తా చాటిన విద్యార్థులకు అభినందనలు

టెక్కలి : మండలంలోని సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి చదివి ఉత్తీర్ణత సాధించిన విజేతలకు సోమవారం ప్రధానోపాధ్యాయులు సత్తారు వేణీకుమారి అభినందించారు. తమ పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు మాధ్యమంలో 99 మంది హాజరు కాగా, 94 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిలో 574 మార్కులతో పాటు 500 దాటి మార్కులు వచ్చిన 30 మందికి అభినందిస్తూ... స్వీట్లు తినిపించారు.

నందిగాం : ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమస్థానం పొందిన విద్యార్థులకు మండలంలోని లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చిలుకు కృష్ణారావు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పిరియా ధర్మారావు, ఉపాధ్యాయులు తులసీప్రసాద్, రంకిణి రామారావు పాల్గొన్నారు.



నందిగాం : అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పలాస : పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన బ్రాహ్మణతర్లా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఉపాధ్యాయులు మిఠాయిలు పంచిపెట్టి అభినందించారు. 500 పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ చూపిన బ్రాహ్మణతర్లా, లక్ష్మీపురం, నీలిభద్ర, కేదారిపురం, పూర్ణ భద్ర, అమలకుడియా గ్రామాలకు చెందిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు స్వీట్లు తినిపించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.వి.రమణారావు, కొయ్యల శ్రీనివాసరావు, జనార్ధనరావు, కిషోర్, భీమశంకర్, మోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సభ్యులు

ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

పోలాకి: మండలంలోని రాజారాంపురంలో సేవా ఇంటర్నేషనల్ సహకారంతో సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యాన ఆర్ఒ మినరల్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. గ్రామానికి తాగునీటి సమస్య ఉందని తెలుసుకుని వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సుభద్రారాణి, హర్షరెడ్డి, డి.వి.రమణమూర్తి, చింతు పాపారావు, లక్కోజి గౌరీశంకర్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

కవిటి: మండలంలోని బల్లిపుట్టుగలో సుదర్శన నారసింహ యాగం ఉత్సవాల్లో భాగంగా స్థానిక అన్నవరం హెల్పింగ్ హేండ్స్ సభ్యులు మజ్జిగ పంపిణీ చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు, యాత్రికులకు ఉచితంగా మజ్జిక పంపిణీకి సుభాషిణి జెన్ని సహకరించారు. కార్యక్రమంలో గోపి బిసాయి, జన్ని చంద్రశేఖర్, ఓంకార్ మజ్జి, సిద్దు మజ్జి, లలిత బిసాయి, సునీత రౌలో, తెలుకుల సంగీత, శ్రీకాంత్ బిసాయి, ప్రవీణ్, రాజేష్, బొనమాలి, నరసింహ, తోట రాజేష్, కార్తిక్, చంటి, వినోద్, శంకర్ పాల్గొన్నారు.

భూముల పరిరక్షణకే డ్రోన్ సర్వే

పలాస: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూములు పరిరక్షించేందుకే డ్రోన్ సర్వే నిర్వహిస్తుందని పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకట్రావు చిట్టి అన్నారు. మండలంలోని బ్రాహ్మణ తర్ల రెవెన్యూ పరిధిలో ఉన్న భూములను రెవెన్యూ అధికారుల ఆధ్వర్యాన సోమవారం డ్రోన్ సర్వే ద్వారా సర్వే చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రోన్ సర్వే ద్వారా భూములకు రక్షణ కలుగుతుందన్నారు. ఒకరి భూములు ఒకరు మార్చేందుకు వీలు లేకుండా ఉంటుందన్నారు. బ్రాహ్మణతర్ల రెవెన్యూ పరిధిలో 562 ఎకరాలను గంట సమయంలో డ్రోన్ సర్వే ద్వారా భూములను సర్వే చేశామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాడాన పుష్ప, ఎంపిటిసి మాజీ సభ్యులు దంతం వైకుంఠరావు, ఉప సర్పంచ్ పొందర ఈశ్వరరావు, విఆర్ఒ సోమేశ్వరరావు, సర్వేయర్ కె.రమేష్, డ్రోన్ సర్వే సిబ్బంది సిహెచ్.భాను, సిహెచ్.రామారావు పాల్గొన్నారు.



డ్రోన్ సర్వే పరిశీలిస్తున్న వెంకటరావు చిట్టి



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి- కొత్తూరు

పాతపట్నం నియోజకవర్గంలో జిల్లేడుపేట, రంపవలస, రౌముదాల వంతెనలు, మెళియాపుట్టి మండలంలో ఐటిడిఎ, వంశధార నుంచి ఎత్తిపోతల పథకం మంజూరుకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషి చేశారని వైసిపి మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు అన్నారు. బత్తిలి రోడ్డులోని వైసిపి కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సిఎం జగన్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లడంతో ప్రభుత్వం రూ.262 కోట్లు నిధులు మంజూరు చేసిందని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మొజ్జాడ చక్రపాణి, ఆనందరావు, బి.శ్రీను, లోతుగెడ్డ తిరుపతిరావు, పి.అశోక్, పడాల కృష్ణారావు, ఎంపిటిసి వి.లక్ష్మీనారాయణ, బి.రామకృష్ణ, ఎం.రామారావు, పంకాస్‌దాసు, పి.కొండలరావు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం



కవిటి : నగదును అందిస్తున్న గ్రామస్తులు

కవిటి: ఇటీవల చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందిన మండలంలోని సీమూరుకు చెందిన శివంగి గురుమూర్తి కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. దయనీయమైన వారి కుటుంబ పరిస్థితులు తెలిసిన గ్రామంలోని ఆసిరిపోలమ్మ యూత్ కమిటీ ఆధ్వర్యాన గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తమవంతు సహాయంగా సోమవారం వారి కుటుంబానికి రూ.50 వేలు అందించారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ సంఘం నాయుడు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వివాహానికి...

మండలంలోని కొర్రాయిపుట్టుగకు చెందిన నిరుపేద కళ్యాణి వివాహానికి స్థానిక హెల్పింగ్ హాండ్స్ సంస్థ అండగా నిలిచింది. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన కళ్యాణి బంధువుల వద్ద పెరిగి పెద్దయింది. అయితే ఇటీవల ఆమెకు వివాహం నిశ్చయమైంది. కానీ, ఆర్థిక సమస్యలు ఆమె వివాహానికి ఆటంకం కల్పించాయి. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తమ సంస్థ ఆధ్వర్యాన సోమవారం రూ.11 వేలు, కోబ్రా మేనేజ్‌మెంట్ తరుపున రూ.1500 పెళ్లి చీర, తాంబూలాన్ని కళ్యాణికి కానుకగా అందించారు. కళ్యాణి వివాహానికి సహకరించిన హెల్పింగ్ హేండ్స్ సభ్యులను స్థానికులు అభినందించారు.

సూరప్పడుకు...

రణస్థలం రూరల్ : మండలంలోని మహంతిపాలెంకు చెందిన గొర్రెల యజమాని గణమాన సూరప్పడు చెందిన గొర్రెలు ఇటీవల ఎచ్చెర్ల మండలం తమ్మినాయుడుపేట జరిగిన రోడ్డు ప్రమాదంలో 65 గొర్రెలు మృతి చెందాయి. మరో 33 గొర్రెలు గాయాలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి. విషయం తెలుసుకొన్న ఎచ్చెర్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైడి శ్రీనివాసరావు సోమవారం మహంతిపాలెంలో సూరప్పడు ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కెల్ల రమణ, వనము అప్పలనాయుడు, మన్నేల శ్రీనివాసరావు, ముద్దాడ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని మశఖపురానికి చెందిన అంబటి మాదయ్య చ్చకామెర్లతో బాధపడుతున్నారు. దీంతో గ్రామ యువకులు తమ వంతు సాయంంగా రూ.5 వేలు, పవన్ సేవా సంస్థ నుంచి రూ.4 వేలు జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పాన దుర్యోధనరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బాలరాజు, ప్రేమ్, ధర్మరాజు పాల్గొన్నారు.